క్లుప్తంగా

నేడు, రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

అచ్చంపేట: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలలో గురు, శుక్రవారాలలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆ శాఖ ఏఈ శివకోటిరెడ్డి తెలిపారు. తరచూ వచ్చే విద్యుత్ అంతరాయాలని నివారించేందుకు ఊటుకూరు నుంచి నూతన విద్యుత్ లైను వేసే క్రమంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం అనివార్యమైందన్నారు. వినియోగదారులు, విద్యుత్ ఆధారిత వ్యాపారులు సహకరించవలసినదిగా ఏఈ శివకోటిరెడ్డి కోరారు.

వైద్య శిబిరం ప్రారంభించిన డాక్టర్ గజ్జల



రుద్రవరం(ముప్పాళ్ళ): మండలంలోని రుద్రవరం గ్రామంలో గజ్జల నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో జీబీఆర్ హాస్పిటల్ వైద్య బృందం బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి పాల్గొని వైద్య సేవలందించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా అందించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాప్రోలు వెంకటకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఇందూరి నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఎంజేఎం రామలింగారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, గున్నం పెద్దిరెడ్డి, తిగుళ్ల సుబ్బారెడ్డి, ఇసిరెడ్డి శివకోటిరెడ్డి, ఇందూరి శివారెడ్డి, గున్నం కృష్ణారెడ్డి, రాప్రోలు అంజిరెడ్డి పాల్గొన్నారు.

గ్రామస్తులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



అచ్చంపేట: గ్రామస్తులు ముఖ్యమైన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అచ్చంపేట సీఐ పి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని చింతపల్లిలో మంగళవారం రాత్రి గ్రామస్తులకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల వచ్చే అనర్థాలను వివరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపే వారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం నేరంగా పరిగణింపబడుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో మద్యం ప్రభావం, సైబర్ మోసాలు, దోపిడీల బారిన పడకుండా ఏ విధంగా ఉండాలో వివరించారు. ఇంటర్నెంట్ సురక్షితంగా ఎలా వాడుకోవాలో వివరించారు. బాల్యవివాహాల వల్ల అనర్థాలను తెలియచేశారు. బాల్య వివాహాలపై సమాచారం అందజేసేందుకు 1098కి ఫోన్ చేయాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మంచివారు మా రాము మాష్టారు



అమరావతి: విద్యార్థులతో లౌక్యంగా, తోటి ఉపాధ్యాయులతో సౌమ్యంగా, పెద్దల దగ్గర వినయంగా ఉండే మా రాము మాష్టారు మంచివాడని శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్ కరస్పాండెంట్ ఆళ్ళగడ్డ సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మాజేటి రామాంజనేయులు పదవీ విరమణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు పాఠశాల పాలకవర్గ ఉపాధ్యక్షుడు పారేపల్లి సత్యనానాయణ అధ్యక్షత వహించారు. సురేష్‌కుమార్ మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో సుమారు 75 పంవత్సరాల చరిత్రగల శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసి అక్కడే ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడుగా పని చేయటం రాము మాష్టారి అదృష్టమన్నారు. గొప్పవారి జీవితాలు పూలపాన్పులు కావని ఎన్నో కష్టానష్టాలకోర్చి ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు. విద్యార్థులు గొప్ప లక్ష్యాన్ని ఏర్పర్చుకుని జీవితంలో పైకి ఎదగాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం, పాఠశాల పాలకవర్గ సభ్యులు ప్రధానోపాధ్యాయుడుగా రామాంజనేయులు సేవలను కొనియాడారు. రామాంజనేయులు దంపతులను పాఠశాల పాలకవర్గం, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ అసోసియేషన్, విద్యార్థులు స్నేహితులు, గ్రామస్తులు శాలువాలు, పూలమాలలు, అభినందన పత్రాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల పాలకవర్గ కార్యదర్శి గుబ్బా వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, ఇంగ్లీషు మీడియం ప్రధానోపాధ్యాయుడు ముత్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పెదకూరపాడు సచివాలయం



రెండేళ్ల క్రితం ప్రారంభమైన జలాల్‌పురం సచివాలయం

నాడు అభివృద్ధికి ఆనవాళ్లు.. నేడు నిర్లక్ష్యానికి సాక్ష్యాలు

పెదకూరపాడు: గత ప్రభుత్వం రూ.లక్షల వ్యయంతో అభివృద్ధి ఆనవాలుగా నిర్మించిన గ్రామ సచివాలయాలు.. పెదకూరపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహించకుండా కూటమి ప్రభుత్వం నిరుపయోగంగా ఉంచింది. పెదకూరపాడులోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం గత ఏడాది ఫిబ్రవరి 26న ప్రారంభం అయింది. పెదకూరపాడు సచివాలయం–2ను గత ఏడాది ప్రారంభించారు. జలాల్‌పురం గ్రామ సచివాలయంను ప్రారంభించి రెండేళ్లు అయింది. కొంత కాలం ఇక్కడ విధులు నిర్వహించిన సిబ్బంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామంలోని కూటమి నేతల ఒత్తిళ్లతో ఇక్కడ నుంచి కాకుండా గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి అక్కడ నుంచి విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ధనంతో



పెదకూరపాడులో నిరుపయోగంగా ఉన్న నూతన సీహెచ్‌సీ

నిర్మించిన భవనాలు రాజకీయ కక్షతో నిరుపయోగంగా ఉంటున్నాయి. వీటిపై ఎంపీడీవో రామకృష్ణను వివరణ కోరగా కాంట్రాక్టర్లు అప్పగించ లేదంటున్నారు. సీహెచ్‌సీకి సంబంధించి పరికరాలు రాలేదని ఆ శాఖ సిబ్బంది తెలిపారు.

సివిల్స్ ర్యాంకర్ ప్రత్యూష్‌కు సత్కారం



సివిల్స్ ర్యాంకర్ ప్రత్యూష్‌ను సత్కరించిన అభ్యుదయ విజ్ఞాన సమితి బాధ్యులు

సత్తెనపల్లి: చిన్నతనం నుంచి ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకుంటే ఆ చదువే సమాజంలో గౌరవ మర్యాదలను కల్పిస్తుందని అభ్యుదయ విజ్ఞాన సమితి అధ్యక్షుడు మాడా మల్లికార్జునరావు అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన సీనియర్ న్యాయవాది పెండెం బాబురావు చిన్న కుమారుడు పెండెం ప్రత్యూష్ సివిల్స్–2024 ఫలితాల్లో జాతీయ స్థాయిలో 797వ ర్యాంక్ సాధించడాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రత్యూష్‌ను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ ఆస్తులు ఉన్నా లేకపోయినా చదువును నిర్లక్ష్యం చేయకూడదని, చదువే భవిష్యత్ సంపద అన్న విషయాన్ని ప్రతి తల్లిదండ్రులు గమనించాలన్నారు. ప్రత్యూష్ చిన్నతనం నుంచి బాగా చదివి అన్నిటిలో టాపర్‌గా నిలిచాడన్నారు. ప్రణాళికాబద్ధంగా పట్టుదలతో కృషి చేసి సివిల్స్‌లో ప్రతిభ కనబరిచాడన్నారు. ప్రత్యూష్‌ను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రత్యూష్‌ను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. అలాగే కుమారుడిని ఉన్నత స్థానానికి తీసుకొచ్చేందుకు కృషి చేసిన తండ్రి పెండెం బాబురావును అభినందించారు. కార్యక్రమంలో మల్లికార్జునరావు మిత్ర బృందం షేక్ సలాం, షేక్ జాకీర్, కూనాగు వెంకటేశ్వర్లు (బుజ్జి), పుసులూరి చిన్నికృష్ణ, విప్పర్ల శ్రీనివాసరావు ఉన్నారు.

ఆకస్మికంగా పోలీసు స్టేషన్ తనిఖీ



పెండింగ్ కేసుల రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ

రాజుపాలెం: పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను ఎస్పీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. దొంగతనాల కేసులో ప్రాపర్టీ కోల్పోయిన వారికి రికవరీపై దృష్టి సారించాలని తెలిపారు. ఫిర్యాదులు వచ్చినప్పుడు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఆయన వెంట ఎస్ఐ కె.వేణుగోపాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పది ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఉపాధ్యాయులు ఉత్తమ బోధన అందజేయడంతో పాటు విద్యార్థులను పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేశారు. దీంతో పాటు తల్లిదండ్రులు ప్రత్యేక పర్యవేక్షణతో పట్టుదలతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మెరుగైన మార్కులతో సత్తా చాటారు. ప్రతిభ చూపిన విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.



ఎం సాయి శ్రీ చరణ్



కుసుమవెంకటహరిప్రియ



సయ్యద్ సమిరిన్



అనుముల నాగవైష్ణవి



గంజనబోయిన రాధిక



ఎన్.శ్రీనిజ



వేముల వెన్నెల



సందీప్ కుమార్



తిమ్మిశెట్టి నవ్యశ్రీ



డి.యశశ్విని



శివపార్వతి, పి.రేఖ, సీహెచ్.మేరీ



శ్యాంకుమార్‌రెడ్డి, భువనచంద్ర, నాగసంజయ్.

సత్తెనపల్లి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఈ ఏడాది ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల విద్యార్థులు మార్కుల పరంగా భళా అనిపించారు. సత్తెనపల్లి మండలంలో 18 ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 1,217 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 912 మంది ఉత్తీర్ణులయ్యారు. 74.94 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

పాఠశాలల వారీగా ఫలితాలు ఇలా.. .

- రామకృష్ణాపురం ఏపీ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 54 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 48 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎం.సాయి శ్రీ చరణ్ 587, బుస్సా ప్రశాంత్ కుమార్ 535 మార్కులు సాధించారు.
- రామకృష్ణాపురం ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ బాలికల గురుకుల పాఠశాల నుంచి 80 మంది పరీక్షకు హాజరుకాగా 65 మంది ఉత్తీర్ణులయ్యారు. సీహెచ్ సుగంధన 578, వై.ప్రీతి 548 మార్కులు సాధించారు.
- బృగుబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 113 మందికి 84 ఉత్తీర్ణులవగా, పి.కుసుమ వెంకట హరిప్రియ 586, కందుల దీప్తి 574 మార్కులు సాధించారు.
- పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 206 మందికి 155 మంది ఉత్తీర్ణులవగా, సయ్యద్ సమిరిన్ 582, ఏ నాగవైష్ణవి, రమ్యపావని, వర్షిని 578 మార్కులు సాధించారు. సుగాలీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 133 మందికి 95 మంది ఉత్తీర్ణులవగా, మోడీ యామిని 552, ఆకురాతి దేవర లక్ష్మీ నరసింహ 549 మార్కులు సాధించారు. కేజీబీవీ నుంచి 38 మందికి 31 మంది ఉత్తీర్ణులవగా, పాలడుగు మేఘన 520, పణితి సుచరిత 495 మార్కులు సాధించారు.
- కట్టమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 49 మందికి 41 మంది ఉత్తీర్ణులవగా, వై.పవన్ 576, సీహెచ్ శ్రావణి 565 మార్కులు సాధించారు.
- నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 65 మందికి 48 మంది ఉత్తీర్ణులవగా, పూజల ప్రణీత 574, పోసిపోగు నవీన్ 541 మార్కులు సాధించారు.
- కొమెరపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 65 మందికి 50 మంది ఉత్తీర్ణులవగా, శ్రీ రేవతి 570, కేఎస్‌కే యాస్మిన్ 553 మార్కులు సాధించారు.
- పణిదంలో 63 మందికి 40 మంది ఉత్తీర్ణులవగా, కె.మోహన్ మహిత 567, దార్ల భార్గవ్ 556 మార్కులు సాధించారు.
- వెన్నాదేవిలో 31 మందికి 19 మంది ఉత్తీర్ణులవగా, దేవి శ్రీ సాహితి 565, రాట్నాల శ్వేత హర్షిని 556 మార్కులు సాధించారు.
- అబ్బూరులో 43 మందికి 33 మంది ఉత్తీర్ణులవగా, గొర్రెపాటి శ్రీహర్ష 564, నీలం వెంకట వైష్ణవి 545 మార్కులు సాధించారు.
- రెంటపాళ్లలో 58 మందికి 33 మంది ఉత్తీర్ణులవగా, టి.హేమలత 556, డి.సాయిరాం 507 మార్కులు సాధించారు.
- దూళిపాళ్లలో 45 మందికి 28 మంది ఉత్తీర్ణులవగా, ముట్లూరి నవ్య 556, అన్నపురెడ్డి కారుణ్యశ్రీ 541 మార్కులు సాధించారు.
- లక్కరాజుగార్లపాడులో 69 మందికి 56 మంది ఉత్తీర్ణులవగా, పుట్టి యోగ హర్షిత 549, కోటపాటి నందు 547 మార్కులు సాధించారు.
- పెదమక్కెనలో 30 మందికి 25 మంది ఉత్తీర్ణులవగా, బి.దుర్గామహేశ్వరి 545, ఎస్ హిమజ 509 మార్కులు సాధించారు.
- గుడిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 34 మందికి 21 మంది ఉత్తీర్ణులయ్యారు. వై.ఎస్.లిఖిత్‌రెడ్డి 522, కె.వై.అఖిల్ 501 మార్కులు సాధించారు.

నకరికల్లులో 78 శాతం

నకరికల్లు: మండలంలోని పదో తరగతి విద్యార్థులు ప్రతిభ చాటారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. 590 మార్కులతో గంజనబోయిన రాధిక (కుంకలగుంట) ప్రథమ, 585 మార్కులతో ఎన్.శ్రీనిజ (నకరికల్లు) ద్వితీయ, వేముల వెన్నెల (నకరికల్లు) 582 మార్కులతో తృతీయస్థానం సాధించి సత్తాచాటారు. నకరికల్లు ఉన్నత పాఠశాలలో 77 మంది విద్యార్థులకు 67 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎన్.శ్రీనిజ 585, వేముల వెన్నెల 582, పి.మల్లిఖార్జున 581 మార్కులు సాధించారు. కుంకలగుంటలో 49 మందికి 40 మంది ఉత్తీర్ణులవగా, గంజనబోయిన రాధిక 590, ఊసా గీతాంజలి 577, చెన్నం నాగమణి 577, తుపాకుల కుందల 575 మార్కులు సాధించారు. చేజర్లలో 31 మందికి 24 మంది ఉత్తీర్ణులవగా, జి.వినీత 530, కె.స్వాతి 498, సీహెచ్ రవితేజ 488 మార్కులు సాధించారు. గుండ్లపల్లిలో 116 మందికి 79 మంది ఉత్తీర్ణులవగా, జానపాటి హుస్సేన్‌బాషా 561, టి.అనిత 543, కె.అక్షయ 541 మార్కులు సాధించారు. చల్లగుండ్లలో 23 మందికి 14 మంది ఉత్తీర్ణులయ్యారు. బత్తుల శివనందిని 567, మిరియాల శ్రీలక్ష్మి 535, కందుకూరి గోపయ్య 509 మార్కులు సాధించారు. దేచవరంలో 72 మందికి 61 మంది ఉత్తీర్ణులవగా, బి.య/ శ్రీ సత్యకరిణి 573, లక్ష్మీసాగర్‌బాబు 569, నాగూర్‌బి 563 మార్కులు సాధించారు. కేజీబీవీలో 40 మందికి 32 మంది ఉత్తీర్ణులవగా, ఎన్.రోషిణి 533, వి.హేమలత 517, వై.జెస్సీ 509 మార్కులు సాధించారు. చల్లగుండ్ల వికలాంగుల పాఠశాలలో 11 మందికి 11 మంది ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు సాధించారు. షేక్.అఫ్రోజ్‌బాషా 327 మార్కులు సాధించాడు. కాగా చల్లగుండ్ల శ్రీవిశ్వశాంతి నుంచి 46 మందికి 40 మంది ఉత్తీర్ణులవగా, ఎం.డి.ఫరూక్ 577 మార్కులు సాధించాడు. శ్రీవిశ్వశాంతి నకరికల్లు నుంచి ఏడుగురికి ఆరుగురు ఉత్తీర్ణులయ్యారు. షేక్.రఫీ, 543, షేక్ ఖాజావలి 500 మార్కులు సాధించారు.

అచ్చంపేటలో 93 శాతం

అచ్చంపేట: పది పబ్లిక్ పరీక్షల ఫలితాలు బుధవారం వెలువడ్డాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు విశేష ప్రతిభ చూపించారు. మండలంలో మొత్తం 550 మంది విద్యార్థులకుగాను 540 మంది ఉత్తీర్ణులై 93 శాతం సాధించారు. స్థానిక జెడ్పీ హైస్కూలు నుంచి 143 మంది విద్యార్థులకు 127 మంది ఉత్తీర్ణత సాధించారు. 578 మార్కులతో సీహెచ్ సందీప్‌కుమార్ మండల ఫస్ట్, 577 మార్కులతో తిమ్మిశెట్టి నవ్యశ్రీ ద్వితీయ స్థానం సాధించారు. మాదిపాడులో 27 మందికి 25 మంది ఉత్తీర్ణులవగా, పెదపాలెం జెడ్పీ హెచ్ నుంచి 26 మందికి 17 మంది, కొండూరు జెడ్పీహెచ్ నుంచి 18 మందికి 17 మంది, వేల్పూరులో 69 మందికి 68 మంది, కోనూరులో 32 మందికి 31 మంది, సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 72 మందికి 64 మంది, కేజీబీవీలో 41 మందికి 41 మంది ఉత్తీర్ణత సాధించారు. స్థానిక బ్లూబెల్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు నుంచి 82 మంది విద్యార్థులకు గాను అందరు ఉత్తీర్ణులయ్యారు. డి.యశశ్విని 594, పూజశ్రీసత్య 591 మార్కులు సాధించారు.

రాజుపాలెంలో 83 శాతం



మెరుగ హాసిని



మెరుగు హరిణి

రాజుపాలెం: మండలంలో పదవ తరగతి విద్యార్థులు 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో–1, 2 మల్లిఖార్జునశర్మ, నరసింహారావులు బుధవారం తెలిపారు. మండల కేంద్రంలోని నవోదయ పాఠశాల నుంచి 37 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణత సాధించగా, రామన వెంకటరామ్‌చరన్ 568 మార్కులు సాధించాడు. గణపవరం జిల్లా పరిషత్ పాఠశాలలో 94 మందికి 77 మంది ఉత్తీర్ణులవగా, హాసిని 584, హరిణి 582 మార్కులు సాధించారు. రాజుపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో 65 మందికి 48 మంది ఉత్తీర్ణులవగా, పవిత్రమారి 581, నవ్య 569 మార్కులు సాధించారు. అనుపాలెంలో 52 మందికి 48 మంది ఉత్తీర్ణులవగా, కల్యాణ్‌రెడ్డి 573, బి.దుర్గాభవాని 567 మార్కులు సాధించారు. కోటనెమలిపురిలో 41 మందికి 31 మంది ఉత్తీర్ణులవగా, బి.గాయత్రి 564, సీహెచ్ తేజశ్రీ 557 మార్కులు సాధించారు. నెమలిపురిలో 65 మందికి 57 మంది ఉత్తీర్ణులవగా, ఎస్‌కె నజీరా 545, టి.పద్మజ 543 సాధించారు. ఇనిమెట్లలో 27 మందికి 22 మంది ఉత్తీర్ణులవగా, వై.లక్ష్మీకుమారి 565, టి.అవినాష్ 506 మార్కులు సాధించారు. కేజీబీవీలో 36 మందికి 33 మంది ఉత్తీర్ణులవగా, జె.హారిక 513, బిఎల్ ప్రసన్న 511 మార్కులు సాధించారు. పరుచూరి పాఠశాల నుంచి 9 మందికి 8 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవోలు తెలిపారు.

ముప్పాళ్ళలో 71% ఉత్తీర్ణత నమోదు

ముప్పాళ్ళ: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 71 ఉత్తీర్ణతా శాతం నమోదైంది. మొత్తం 340 మంది విద్యార్థులకు గాను 244 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ–2 సీతారామిరెడ్డి బుధవారం తెలిపారు. ముప్పాళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏ యశస్విని 579, ఎమ్.సాహితీకృష్ణ 576, కే.మానసహిమకార్తీక 568 మార్కులతో మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మాదలలో 53.4%, దమ్మాలపాడులో 87.9%, నార్నెపాడులో 81%, బొల్లవరంలో 88.9%, గోళ్ళపాడు కేజీబీవీలో 78.4% ఉత్తీర్ణత నమోదైనట్లు ఆయన తెలిపారు.

విద్వాన్ హైస్కూలులో 41 మందికి 41 మంది ఉత్తీర్ణులవగా, పి.దివ్య 591 మార్కులు సాధించింది.

బెల్లంకొండలో 85 శాతం

బెల్లంకొండ: పది ఫలితాలలో మండలంలో 85 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో బి.రాజకుమారి తెలిపారు. మండలంలో 248 మంది పరీక్షలు రాయగా 210 మంది పాసైనట్లు తెలిపారు. విజ్‌డమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన షేక్ అసిఫా 561, కేజీబీవీకి చెందిన పి.మహాలక్ష్మి 552 సాధించారు. బెల్లంకొండ జెడ్పీ పాఠశాలలో 86 మందికి 66 మంది పాసవగా, డి.సాయి తేజ 532, షేక్ రేష్మ 526, చల్లా భాజీ సైదా 515 మార్కులు సాధించారు. పాపాయిపాలెంలో 62కి 53 మంది పాసవగా, షేక్ సమీరా 547, అంజలి భాయ్ 537, మౌనిక 517, చంద్రాజుపాలెంలో 28కి 27 మంది ఉత్తీర్ణత సాధించగా, కృపారావు 519, వెంకట మురళీకృష్ణ 477, ప్రభాకర్ 471, కేజీబీవీలో 39 మందికి 38 మంది పాసవగా, బి.ప్రసన్న 580, మహాలక్ష్మి 552, భవ్య శ్రీ 547, నాగిరెడ్డిపాలెం విజ్‌డమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 15 మందికి 15 మంది పాసవగా, షేక్ ఆసిఫా 561, షేక్ అన్షు 550, సిహెచ్ అజయ్ 548 మార్కులు సాధించారు. బెల్లంకొండ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో 18 మంది విద్యార్థులకు 17 మంది ఉత్తీర్ణత సాధించారు.

క్రోసూరులో 92.96 శాతం

క్రోసూరు: మండలంలో పది పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు పోటాపోటీగా విజయదుందుభి మోగించాయి. మండలంలో 10 ప్రభుత్వ, 4 ప్రయివేటు పాఠశాలలున్నాయి. మొత్తం 867 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 806 మంది పాసయ్యారు. 92.96 శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 500 పైగా మార్కులు వచ్చిన వారు 239 మంది ఉన్నారు. బుధవారం పాఠశాలల వారీగా ఫలితాలను ఎంఈవోలు ఏకుల ప్రసాదరావు, ఎం.గణేష్‌లు తెలియజేశారు. క్రోసూరు జెడ్పీ పాఠశాలలో 82 మందికి 66 మంది పాసయ్యారు. దొడ్లేరులో 147 మందికి 133 మంది, బయ్యవరంలో 60 మందికి 57 మంది, జెడ్పీ నాగవరంలో 22 మందికి 18 మంది, ఊటుకూరులో 68 మందికి 65 మంది, 88 త్యాళ్లూరు 55 మందికి 51 మంది, గుడిపాడులో 18కి 15 మంది, హసనాబాద్ 41కి 36, ఏపీ మోడల్ స్కూల్‌లో 92కి 90 మంది, కేజీబీవీలో 39కి 38 పాసయ్యారు. అదే విధంగా జై భారత్ పబ్లిక్ స్కూల్‌లో 129కి 124 మంది, సెయింటాన్స్‌లో 30 కి 29, శ్రీపద్మావతి క్రోసూరు 58కి 58, విజ్ఞాన్ దొడ్లేరు 26కి 26 మంది పాసయ్యారు.

- క్రోసూరు కేజీబీవీలో 97.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రత్యేక అధికారి సీహెచ్ ఇందిరాప్రియదర్శిని బుధవారం తెలిపారు. 39 మంది పరీక్షలు రాయగా 38 మంది బాలికలు పాసయ్యారు. వీరిలో దామవరపు శివపార్వతి 551/600, పోసిపోగురేఖ 545/600, చిలకా మేరీ 536/600 సాధించారు.
- క్రోసూరు ఏపీ మోడల్ స్కూల్ అత్యధిక ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపాల్ మేరీ సూజన్ బుధవారం తెలిపారు. 92 మంది పరీక్షలు రాయగా 90 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 550 పైగా మార్కులు సాధించిన వారు 13 మంది ఉన్నట్లు తెలిపారు. అత్యధికంగా శ్యాంకుమార్‌రెడ్డి 580/600, భువనచంద్ర 579/600, నాగసంజయ్ 573/600 సాధించారు. 500పైగా 34 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.
- పది పరీక్ష ఫలితాలు బుధవారం వెలువడటంతో మండలంలో ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు జెడ్పీటీసీ షేక్ జమీలాగఫూర్ అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా ఒక ప్రకటనలో జెడ్పీటీసీ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులు 867 మందికి 806 మంది ఉత్తీర్ణత సాధించటం సంతోషకరమని అన్నారు.

పదిలో ప్రతిభావంతులకు సత్కారం



సత్కారం అందుకున్న టెన్త్ ప్రతిభావంతులైన విద్యార్థులతో డాక్టర్ సుధీర్ భార్గవ్‌రెడ్డి

సత్తెనపల్లి: విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి అన్నారు. బుధవారం విడుదలైన పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన సంకుల నవ్య, మటూరీ రేవతి, వనమాల సునీతరెడ్డిలను పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా సుధీర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షుడు నక్కా శ్రీనివాసరావు, దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు గోర, నాయకులు గుజ్జర్లపూడి సతీష్, లోకా మాధవ, తుమ్మల వెంకటేశ్వరరావు, వల్లెం నరసింహారావు, రఫీ, కిరణ్, సంకుల తిరుమలరావు, సందెపు గాంధీ తదితరులు ఉన్నారు.

పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలి



పోలీస్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పి కె.శ్రీనివాసరావు

నకరికల్లు: పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశించారు. నకరికల్లు పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఎఫ్ఐఆర్ ఇండెక్స్, కేసుడైరీలు, రికార్డులు, గదులు పరిశీలించారు. రిసెప్షన్‌లో కూర్చొని ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ తీరులో వ్యవహరించాలన్నారు. పెండింగ్ కేసులు తగ్గించాలని, చోరీ కేసుల్లోని ప్రాపర్టీ రికవరీపై దృష్టి సారించాలన్నారు. గంజాయి, మద్యం, ఇసుక అక్రమ తరలింపులపై దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాలు, లోన్‌యాప్‌ల మోసాలు, పోక్సో నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల మహిళా పోలీసుల సహకారంతో మహిళలపై జరుగుతున్న నేరాలు అరికట్టడంపై దృష్టి సారించాలన్నారు. ఎస్ఐ చల్లా సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.